## లోక్ సభ ఎన్నికల దృష్ట్యా రెండు రోజుల వేతనంతో కూడిన సెలవు

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** లోక్ సభ ఎన్నికల దృష్ట్యా ఈ నెల 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ కార్యక్రమాల రోజున భారత్ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వేతనంతో కూడిన సెలవుగా మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదిలాబాద్ (ఎస్. టి.) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో సిర్పూర్, ఆసిఫాబాద్ (ఎస్.టి) అసెంబ్లీ సెగ్మెంట్లలో ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయడం జరిగిందని, పోలింగ్ కార్యక్రమం నిర్వహణ కొరకు అవసరమైన సామాగ్రి సమకూర్చడం, అమర్చడం ఇతర పనుల కొరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన విద్యా సంస్థలు, కళాశాలలు, కార్యాలయాలకు పోలింగ్ ముందు రోజు అయిన ఈ నెల 12న వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి




# పదేళ్ల నిజం కెసిఆర్ పాలన

* పదేళ్ల విషం బిజెపి పాలన
### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్



**ప్రజాపక్షం/హుజురాబాద్ :** పదేళ్ల నిజం.. కేసిఆర్ పాలన, పదేళ్ల విషం.. బిజెపి పాలన, 150 రోజుల అబద్దాల పాలన కాంగ్రెస్ పాలన అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుజురాబాద్‌లో శనివారం నిర్వహించిన రోడ్ షోలో కేటిఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్‌లో బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీ జరుగుతుందని అన్నారు. పదేళ్లు పని చేసిన ప్రధాని మోదీ నిజానికి చేసిన మంచి పనులు ఏంటో చెప్పాలని అన్నారు. ఓ ప్రాజెక్టు కట్టినా, అభివృద్ధి చేసినా, గిరిజనులు, దళితులకు మంచి చేసిన పనులు చెప్పాలని అన్నారు. కానీ ఒక్కటైనా మోదీ చేసిన మంచి పని ఉందా..? అని ప్రశ్నించారు. 2014లో ఇంటింటికి 15లక్షలు జమ చేస్తానని, ఏటా 2కోట్ల ఉద్యోగాలు, రైతుల ఆదాయం డబుల్ చేస్తామని, బుల్లెట్ రైళ్లు, ఇండియాను 5ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ అని కూడా చెప్పాడని, కానీ ఒక్కటైనా అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. బండి సంజయ్ అమిత్ షా చెప్పులు మోసుడు తప్ప కరీంనగర్‌కు ఐదేళ్లలో చేసిందేమి లేదన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతులకు బోనస్, 2లక్షల ఉద్యోగాలు, నిరుపేద యువతుల వివాహానికి తులం బంగారం, స్కూటీలు, మహిళలకు 2500రూ.లు, పెద్దమనుషులకు 4వేల పింఛన్ అని చెప్పి మోసం చేశాడని అన్నారు. రంజాన్ తోఫా లేదు, స్కూటీలు రాలేదన్నారు. కానీ కాంగ్రెస్ లూటీ మాత్రం స్టార్ట్ అయ్యిందన్నారు. బిఆర్ఎస్ పార్టీకి 1012 సీట్లు ఇవ్వాలని, ఆరు నెలల్లో మళ్లీ కేసిఆర్ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారని అన్నారు. అందుకే పార్లమెంట్‌లో గల్లాపట్టి అడిగే ఎంపిలు ఉండాలని అన్నారు. బోయినిపల్లి వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపి అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి ఆత్రం సుగుణ గెలుపు ఖాయం

### జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క



**ప్రజా పక్షం/కాగజ్ నగర్/నిర్మల్ రూరల్ :** గత పది సంవత్సరాల బిజెపి పాలనలో విసుగు చెందిన ప్రజలు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని, ఆదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి ఆత్రం సుగుణ గెలుపు ఖాయమని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ముగింపు ప్రచారంలో భాగంగా శనివారం కాగజ్ నగర్ పట్టణంలో మాజీ ఎంఎల్ఎ కోనేరు కోనప్ప నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో ఆదిలాబాద్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి ఆత్రం సుగుణ దాదాపు లక్ష ఓట్ల మెజార్టీతో గెలుపొందడంతో పాటు రాష్ట్రంలో 14 సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఓటర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణ చేతి గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రావి శ్రీనివాస్,మాజీ ఎంఎల్ఎ కోనేరు కోనప్ప, ఇంచార్జి జిల్లా పరిషత్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ఈ నెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ , ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి వెల్లడించారు. పోలింగ్ స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో జరిగేలా సర్వం సిద్ధం చేశామని పేర్కొన్నారు. శనివారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతితో కలిసి ఎన్నికల ఏర్పాట్లపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2194 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామని చెప్పారు. వీటిలో ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. 17 లక్షల 97 వేల మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో పురుషుల కంటే మహిళలు 40 వేల మంది అధికంగా ఉన్నారని వివరించారు. 42 వేల మంది దివ్యాంగులు ఉన్నారని, వయోవృద్ధులు 13200 మంది ఉన్నారని, వీరి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక వీల్ చైర్, వయోవృద్ధులు దివ్యాంగులను తీసుకెళ్లేందుకు ఒక ఆటోను అందుబాటులో ఉంచుతున్నామని పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు 10,200 మంది ఉండగా, ఇందులో 8815 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారని వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 86.5 శాతం నమోదయ్యిందని వివరించారు. ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ (ఈడీసీ) కింద నమోదు చేసుకున్న 6800 మంది ఉద్యోగులు పోలింగ్ రోజున ఓటు హక్కును వినియోగించుకుంటారని తెలిపారు. ఎన్నికల్లో 28 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారని, నోటాతో కలుపుకుని ఒకటి ఎక్స్ట్రా ఉంటుందని, ఈ మేరకు ఒక్కొక్క పోలింగ్ స్టేషన్‌లో రెండు బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎక్కడ ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరగకుండా 21 ఎఫ్ఎస్టి, 14 ఎస్ఎస్టీ టీంలను ఏర్పాటు చేశామని చెప్పారు. సి విజిల్ యాప్ ద్వారా ఇప్పటివరకు 200 ఫిర్యాదులు వచ్చాయని, 144 ఫిర్యాదులను పరిష్కరించామని పేర్కొన్నారు. మొత్తం 215 రూట్లలో 216 మంది సెక్టార్ ఆఫీసర్లను నియమించామని, ఈవీఎంలను తీసుకెళ్లే వెహికిల్స్‌కు జిపిఎస్ అనుసంధానం ఉంటుందని తెలిపారు. ఇతర జిల్లాల వారు శనివారం సాయంత్రం 6 గంటల తర్వాత పార్లమెంటు పరిధిలో ఉండరాదని స్పష్టం చేశారు. పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో కోడ్ ఉల్లంఘనపై 16 కేసులు నమోదు చేశామని వివరించారు. దాదాపు 8 కోట్ల 87 లక్షల నగదును పట్టుకున్నామని, రెండు కోట్ల 11 లక్షల మద్యం, నాలుగు కోట్ల 87 లక్షల గంజాయిని సీజ్ చేశామని పేర్కొన్నారు. ఇంటింటికీ ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశామని, దాదాపు 97 శాతం ప్రక్రియ పూర్తయ్యిందని చెప్పారు. పోలింగ్ స్టేషన్లలో ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు ప్రత్యేక వసతులు కల్పిస్తున్నామని వివరించారు.శనివారం సాయంత్రం 6 గంటల నుంచి ప్రచారం, సభలు, సమావేశాలు నిషేధమని స్పష్టం చేశారు. ఐదుగురికి మించకుండా ఇంటింటికీ ప్రచారం చేసుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. మద్యం షాపులు మూసివేయాలని, ఎవరైనా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటర్లు 12 రకాల ధ్రువీకరణ పత్రాలతో ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉందని తెలిపారు. పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహిస్తామని, దీనికి ప్రజలంతా సహకరించాలని కోరారు. 13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉందని తెలిపారు. 288 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కరీంనగర్ సిపి అభిషేక్ మొహంతి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బందోబస్తుకు 2500 మంది పోలీసులను వినియోగిస్తున్నామని చెప్పారు. 54 స్పెషల్ క్రిటికల్ పోలింగ్ స్టేషన్లకు పారామిలిటరీ సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. ఈవీఎంలను తరలించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్వో పవన్ కుమార్, సమాచారశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.లక్ష్మ ణ్‌కుమార్, ఏపిఆర్వో వీరాంజనేయులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ కొండయ్య తదితరులున్నారు.

# ముగిసిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారం

ప్రజాపక్షం/ఇచ్చోడ : ఆదిలాబాద్ జిల్లా పార్ల మెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో శనివారం ఎన్నికల ప్రచారం ముగి సింది. మైకులు, డీజే పాటలు మూగబోయాయి. గత కొద్ది రోజులుగా జోరుగా కొనసాగుతున్న ప్రచారం ఆగిపోయింది. గత కొన్ని రోజులు గా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు మండు వేస వని లెక్క చేయ కుండా ఉదయం నుంచి రాత్రి వరకు నేనా.. అంటూ గ్రామాల్లో జోరుగా ప్రచారం చేశారు. తమకే ఓటు వేయాలంటూ అభ్యర్థించారు. మూడు వారాల నుంచి మైకులతో మార్మోగిన గ్రామాలు ఒక్కసారిగా మూగబో యాయి. నేడు ఆదివారం డోర్ టు డోర్ ప్రచా రాన్ని నిర్వ హించుకునేందుకు ఎన్నికల కమీషన్ అనుమతి ఇచ్చింది. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ఓటింగ్ జరగ నుంది. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. ఎన్నికల నిబంధనలను అన్ని పార్టీలు, నాయకులు, నేతలు పాటించాలనీ ఎన్ని కల సంఘం పేర్కొంది. జూన్ 4న అభ్యర్థుల భవిత్యం తేలనుంది.

## అభివృద్ధి చేసిన వ్యక్తిగా అడుగుతున్నా.. ఆదరించండి



ప్రజాపక్షం/ఇచ్చోడ : ఆదిలాబాద్ జిల్లాను అభి వృద్ధి చేసిన వ్యక్తిగా అడుగుతున్నా... ఎంపీగా ఓటు వేసి ఆదరించాలనీ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్ వేడుకున్నారు. ప్రచారంలో భాగంగా శనివారం బోథ్ నియోజక వర్గంలోని తాంసి, భీంపూర్, నేరడిగొండ, తలమడు గు మండలా ల్లోని ఆయా గ్రామాల్లో జోరుగా ప్రచారంను నిర్వహిం చారు. పలు గ్రామాల్లో రోడ్ షో చేప ట్టారు. గతంలో మంత్రిగా, ఎమ్మె ల్యేగా, ఎంపీగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ ఓటు వేసి గెలిపించాలనీ కోరారు. ఈ కార్యక్ర మంలో ఆయా మండ లాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో జోరుగా బిఆర్ఎస్ ప్రచారం



ప్రజాపక్షం/ఇచ్చోడ : ఇచ్చోడ మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ నాయ కులు జోరుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వ హించారు. మండల కేంద్రమైన పలు కాలనీల్లో కారు గుర్తుకు ఓటేసి ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలనీ కోరుతూ ఇంటింటా ప్రచారం చేశారు. గత తొమ్మిదిన్నర బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిం చిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మళ్లీ ఓట్ల ను అడిగే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని బీఆ ర్ఎస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏనుగు కృష్ణారెడ్డి, సుభాష్, ముండే పాండురంగ్, సాబీర్, గణేశ్, సర్పాడే రమేశ్, ప్రవీణ్, వెంకటేశ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి



ప్రజాపక్షం/మెట్ పల్లి : ప్రజల స్థితిగతులను మార్చే శక్తి ఓటు కే ఉంది. ప్రభుత్వాల ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు ఎంత అవ సరమో ఆ ప్రజా ప్రతినిధిలను ఎన్నుకు నేందుకు ఓటు అంతే అవసరం అని బీఎ ల్ఓ రాష్ట్ర అధ్యక్షురాలు నాజిమా బేగం అన్నారు. అనంతరం ఈ అవగాహన సమావే శంలో ఆమె మాట్లాడుతూ కానీ చాలా మంది ఓటును కేవలం ఎన్నికల కోసమే అన్నట్లు రాజకీయ తంతుగా మాత్రమే భావిస్తున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలి సమాజం పురోగతి సాధించాలి, మనం బాగు పడాలి అనే తాపత్రయంలో పాటు ఓటూ వేయడమో ముఖ్యమే అందుకే దేశ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ప్రజాస్వామ్య వర్ధిలాలంటే ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును విని యోగించుకోవాలి.

**ఓటు అనే రెండక్షరాలు దేశ చరిత్రనే మార్చేస్తుంది**

18 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయసు వున్న వ్యక్తి ఎటువంటి ఒత్తిడి లేకండా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసే హక్కును కలిగి ఉన్నందున.ప్రజాస్వామ్యం భావ జాలం సమర్థించబడానికి ఓటు హక్కు చాలా ముఖ్యం. కులం, మతం, లేదా సామాజిక హోదాతో సంబంధం లేకుండా ఏ వ్యక్తి అయినా ఓటు వేసే హక్కు ఉన్నందున ఇది మానవ హక్కు ప్రజాస్వా మ్యానికి ఓటు వేయడం ముఖ్యం. ఎందుకంటే ప్రజా స్వామ్య వ్యవస్థలో అధికారంలోకి వచ్చే అభ్యర్థి మెజారి టితో ఎన్నుకోబడాలి అని అర్థం చేసుకోవడం ముఖ్యం. అంటే ఓటు వేయడానికి అర్హత వున్న ఏ వ్యక్తి అయినా ఎలాంటి ప్రభావం లేదా ఒత్తిడి లేకుండా వారి కులం, మతం, ఆర్థిక నేపథ్యం మొదలైన వాటితో సంబంధం లేకుండా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసే స్వేచ్ఛను కలిగి ఉండాలి, ఓటు అనేది నువ్వు వేసై ఇంకొకరు గెల వడం కాదు. ఎవరికి ఓటు వేస్తే నువ్వు గెలుస్తావో వారికి నీ ఓటు వెయ్యి. సరియైన అభ్యర్థిని ఎన్నుకో ప్రజాస్వా మ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పై ఉంది. ఈ సందర్భంగా నాజిమ బేగం పేర్కొన్నారు.

# రాజ్యాంగ వ్యతిరేకులకు ఓట్ల ద్వారానే తగిన గుణపాఠం చెప్పాలి



ప్రజాపక్షం/కోరుట్ల : భారత రాజ్యాంగాన్ని సమూ లంగా నిర్వీర్యం చేయాలని చూస్తున్న రాజ్యాంగ వ్యతి రేకులకు ఈ ఎన్నికల్లో ఓట్ల ద్వారానే తగిన గుణపాఠం చెప్పాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్య క్షులు,కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పేట భాస్కర్ ప్రజ లను కోరారు. శనివారం కోరుట్లలో చివరి రోజు ఎన్ని కల ప్రచారంలో భాగంగా 16 వ, 3వ వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి ని నిజామాబాద్ ఎం పి గా గెలిపించాలని కోరుతూ పేట భాస్కర్ వార్డు కౌన్సిలర్లు నాయకులతో కలిసి విస్తృత ప్రచారం చేశారు ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ మహానీ యుడు బాబు సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ తన జీవితాన్ని ఫణంగా పెట్టి, దేశ ప్రతిష్టను పెంచేలా సర్వసత్తాక సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగా దేశ పౌరులందరికి సమాంతర ఫలాలు అందేలా ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా రచించిన భారత రాజ్యాంగాన్ని బిజెపి పాలకులు దేశంలో మళ్ళీ మేము గెలిస్తే రాజ్యాంగాన్ని తీసివేస్తామని ఓపెన్‌గా ప్రకటిస్తుంటే ఈ దేశ పౌరులుగా అంబేద్కర్ రాజ్యాం గంలో కల్పించిన ఓటు ద్వారానే వారిని ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని పేట భాస్కర్ ప్రజలకు పిలుపుని చ్చారు. ఈ ప్రచారంలో కౌన్సిలర్ మోర్గాడ్ లక్ష్మీ నారా యణ, మాజీ కౌన్సిలర్ చిట్యాల లక్ష్మణ్, మైనారిటీ వింగ్ రాష్ట్ర కార్యదర్శి ఎ ఆర్ అక్బర్, నాయకులు రాజేష్, అశోక్, సంతోష్, జావిద్, హుస్సేన్, షేక్ ముఖీమ్, సిరాజ్, రహీమ్, రమేష్ పాల్గొన్నారు.

# స్థానికుడు' ప్రజాసేవకుడైన 'జీవన్ రెడ్డికి ఓటేద్దాం



ప్రజాపక్షం/మల్లాపూర్ : స్థానికుడు ప్రజా సేవకుడిగా, జగిత్యాల ముద్దుబిడ్డగా పేరొందిన ఎమ్మెల్సీ నిజామా బాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం ముత్యంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్యం రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మూతపడిన నిజాం చక్కర కర్మాగారాల పునరుద్ధరణ కోసం ఎన్నో అలుపెరుగని ఉద్యమాలు చేసి, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి, షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ ధ్యేయంగా కంకణం కట్టుకొని పనిచేసిన గొప్ప వ్యక్తి తాటిపర్తి జీవన్ రెడ్డి అని ఆయ నను భారీ మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత మనపై ఉందన్నారు. స్థానిక రైతుబిడ్డగా జీవన్ రెడ్డికి ప్రజల, రైతాంగ సమస్యలు తెలుసునని ఫ్యాక్టరీ పునరుద్ధరణకు పాటుపడిన జీవన్ రెడ్డిని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబులకు కృతజ్ఞతగా నిలవాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపా ధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, నాయకులు రాజేశం అశోక్, రాజు, ముత్తయ్య, నరేందర్ రెడ్డి, గంగాధర్, పోశయ్య, ఎల్లయ్య, మనోజ్, గణేష్, అశోక్‌లు ఉన్నారు.

# అభివృద్ధి చేసిన 'బిఆర్ఎస్ కి పట్టం కట్టండి'



ప్రజాపక్షం/మల్లాపూర్ : పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో చేసిన అభివృద్ధికి, 6 గ్యారంటీల అమలు కాని అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీల మధ్య తేడా చూసి పార్లమెంట్ ఎన్ని కల్లో ఓట్లు వేయాలని మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కు మద్దతుగా మల్లాపూర్, ఓబులా పూర్, కొత్తదామరాజుపల్లి, పాతధామ్ రాజు పల్లి గ్రామాలలో మద్దతుగా ఉపాధి హామీ కూలీల దగ్గరకు వెళ్లి ప్రచారం నిర్వహించి వారితో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో బంగారు తెలంగా ణగా విరజిల్లిన రాష్ట్రం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి నోచుకోవడం లేదని, పార్ల మెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి పార్టీల నాయకుల అబద్ధపు మాటలకు మరో మారు మోసపోతే హరిగోసప డతారని ప్రజలంతా గమనించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బాజిరెడ్డి గోవర్ధన్ ను గెలిపించి తెలంగాణ గొంతుక పార్లమెంటులో వినిపించేలా చాటి చెప్పాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సరోజన ఆదిరెడ్డి, జెడ్పిటిసి శ్రీనివాస్ ,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, సీనియర్ నాయ కులు డీలర్ మల్లయ్య బద్దంనరసారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు శరత్ లింగస్వామి, జీవన్ రెడ్డి, రాజేందర్, నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ జోరుగా ప్రచారం

ప్రజాపక్షం/బోథ్ : పార్లమెంటు ఎన్నికల ప్రచార పర్వం ముగింపు రోజైన శనివారం ఆయా రాజకీయ పార్టీలు జోరుగా ప్రచారం నిర్వహించాయి. బోథ్ మండలంలో శనివారం కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తూ ఓటర్ల కలిసి తమ పార్టీ తరుపున పోటీలో ఉన్న అభ్యర్థులకే మద్దతు ప్రకటించాలని అభ్యర్థించాయి. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల గురించి ప్రచారం చేయగా గతంలో తాము చేసిన అభివృద్ధి పను లను తెలియజేస్తూ తమ కే మద్దతు ప్రకటించాలని కోరుతూ బిఆర్ ఎస్ నాయకులు ఓటర్లను కలుస్తూ అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో నాయకులు మల్లెపూల సత్య నారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, కుర్మె మహేందర్, గట్ల గంగాధర్, గొల్ల రాజు యాదవ్, నాగేందర్, బోజన్న, అబూద్ తదితరులు పాల్గొన్నారు. ఇక బిఆర్ఎస్ నిర్వహిం చిన ర్యాలీలో బోథ్ జడ్పీటీసి సంధ్యారాణి, ఎంపిపి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, బొడ్డు శ్రీనివాస్, సత్యనారా యణ తదితరులు పాల్గొన్నారు. కాగా సిపిఐ తరుపున ఆదిలాబాద్ ప్రాంతంలో నిర్వహించిన ప్రచారంలో సిపిఐ జిల్లా సహాయ కార్య దర్శి సిర్ర దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

ప్రజాపక్షం/బుగ్గారం : ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బుగ్గారం ఎస్సై శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున మీడియాతో మాట్లాడుతూ జరగబోయే పార్ల మెంట్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ ప్రశాంతవాతావరణంలో జరగడానికి పోలీస్ శాఖ వారు అన్ని రకాల చర్యలు చేపట్టారని అన్నారు. కేంద్ర పోలీస్ బలగాల సహాయంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్సై తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా ఎన్నికల నిబంధనలు పాటించాలని అన్నరు. ఎవరైనా పౌరులు ఎన్నికల నిబంధనలు అతిక్రమించిన శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

ప్రజాపక్షం/గొల్లపల్లి : పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లి, బీబీ రాజు పల్లి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శని వారం రోజున కాంగ్రెస్ పార్టీలో చేరారు. శ్రీరాములపల్లి మాజీ సర్పంచ్ శనిగారపు మల్లేశం 50 మంది అనుచరులతో కలిసి శని వారం ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి ప్రభుత్వ విప్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్ల మెంట్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు తాండ్ర సురేందర్, ఎంపీటీసీ లంబ ధనవ్వ లక్ష్మణ్, డీలర్ రాజి రెడ్డి, గడ్డం తిరుపతి రెడ్డి, పురపటి రాజిరెడ్డి, రాజేష్, నాగరాజు, రాజిరెడ్డి, మాలోత్ రాజేందర్, ఉప సర్పంచ్ జేపీ రమేష్, మందుల స్వామి, మాలోత్ జగన్ నాయక్, జెట్టి మల్లేష్ పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధికి పాటుపడేది కాంగ్రెస్

ప్రజాపక్షం/మెట్ పల్లి : మహిళల అభివృద్ధికి పాటుపడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రాష్ట్ర సీనియర్ నాయకుడు ఎండి. షాకీర్ సిద్ధికీ అన్నారు. పట్టణంలో 12వ వార్డులో శనివారం రబ్బాని పుర, డిడి నగర్, అయ్యప్ప దేవాలయం, టీచర్స్, అర్బన్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డికి మద్దతునిచ్చి కోరుట్ల నియోజకవర్గం భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన వార్డు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరా లలో బిఆర్ఎస్, బిజెపి అభివృద్ధి చేసింది ఏమీ లేదని గతంలో ఎంపీ ధర్మపురి ఆరవింద్, కలవడం కోసం బస్సులో రాను పోను 200 టికెట్ అయ్యేది. కాని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లాలన్న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించింది ఎన్నికల తర్వాత పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేస్తా రని రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీని అభిమానించే ప్రజలు కార్యకర్తలు టి. జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి వార్డు సత్తా చూపాలని ఈ సందర్భంగా షాకీర్ ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో సమైక్య సంఘం అధ్య క్షురాలు పిట్ల లక్ష్మి , స్వప్న, పోశాని, లక్ష్మి , వార్డు మహిళలు పెద్ద ఎత్తున, తదితరులు పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం



ప్రజాపక్షం/సారంగాపూర్ : జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలో శనివారం ఎంపిపి కోలా జెమున శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ గురునాథం మల్లారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ బొడ్డుపల్లి రాజన్న ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలను కలిసి ఈ నెల 13న జరగబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కూలీలను, ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కోశవేని రాజేందర్, తోట మల్లయ్య, సీనియర్ నాయకులు తోట లక్ష్మణ్, ముద్దం చిరంజీవి, వాసం శ్రీనివాస్, బి. రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సోదరులకు అన్యాయం జరుగుతే సహించేది లేదు

ఎంఎల్ఎ రామారావు పటేల్



ప్రజాపక్షం/బైంసా : బైంసా పట్టణంలో ఇటీవల జరిగిన అంజన్న స్వాముల పై జరిగిన అక్రమ కేసులను ఎత్తివేయాలని,ఆదిలాబాద్ జిల్లా జైలులో అరెస్ట్ అయిన అంజన్న స్వాములను కలిసి మీకు అండగా మేమున్నాము.మీ పై పెట్టిన అక్రమ కేసులను కొట్టివేసేంతవరకు మేము పోరాటం చేస్తామని వారికి భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా చూస్తామని వారిలో మనోధైర్యం నింపిన స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్,బీజేపి నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి,ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ పాల్గొన్నారు.

## బిఎస్పిని ఆదరించండి



ప్రజాపక్షం/ముధోల్ : బహుజనుల కోసం పాటు పడే బిఎస్పీ ని ప్రతి ఒక్కరు ఆదరించాలని ఆదిలాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మెస్రం జంగు కోరారు.శనివారం మండల కేంద్రమైన ముధోల్ లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లను మభ్యపెట్టడానికి ఆయా పార్టీలు బూటకపు హామీలిస్తున్నాయని ఎద్దేవాచేశారు.నేడు పోటీ చేసే బీజేపీ,కాంగ్రెస్,బిఆర్ఎస్, గతంలో అధికారంలో ఉన్న ఎలాంటి అభివృద్ధి చేయలేదని గుర్తుచేశారు.అధికారంలో ఉన్నప్పుడు ఓ మాట అధికారంలో లేనప్పుడు ఓ మాట మాట్లాడే పార్టీల వైఖరికి ప్రజలే బుద్ధి చెప్పాల్సిన్నారు.బిఎస్పి నుండి తనను గెలిపించినట్లయితే జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు జగన్మోహన్,మండల అధ్యక్షులు సునీల్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు పటిష్ట బందోబస్తు



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా 2500 పోలీస్ ఫోర్స్ (2000 స్థానిక పోలీసులు, 400 కేంద్ర బలగాలు, 100 మంది తెలంగాణ స్పెషల్ పోలీసులు)లను వినియోగించనున్నామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికలకు కేటాయించబడిన స్థానిక పోలీస్ అధికారులతో పాటు, కేంద్ర బలగాల అధికారులతో శనివారం కరీంనగర్ సిపి అభిషేక్ మొహంతి సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో మే 13న నిర్వహించబోయే లోక్‌సభ ఎన్నికలకు పూర్తిస్థాయిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా సిబ్బందిని కేటాయించామన్నారు. అన్ని పోలింగ్ లొకేషన్లకు రూట్ ఆఫీసర్లతో పాటు స్ట్రైకింగ్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లను కేటాయించామన్నారు. సున్నితమైన , సమస్యాత్మక ప్రాంతాల్లో స్థానిక పోలీసులతో పాటు కేంద్ర పారామిలిటరీ బలగాలను కేటాయించామన్నారు. ఎన్నికల రోజు ముందు ఆదివారం రోజున ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది ఎన్నికల సామాగ్రిని , ఈవీఎంలను స్వీకరించిన తర్వాత వాటికి భద్రతగా వారితో పాటు కేటాయించబడిన పోలింగ్ లొకేషన్, కేంద్రాన్ని తెలుసుకుని వారి వెంటే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నప్పటి నుంచి ఎన్నికలు ముగిసే వరకు ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రాన్ని విడిచి వెళ్లరాదని సూచించారు. పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్ణయించబడినప్పటికీ పోలింగ్ రోజున ఉదయం 6 గంటలకే విధులకు హాజరై సంసిద్ధంగా ఉండాలన్నారు. పోలింగ్ రోజున ఓటర్లను క్యూ పద్ధతిలో ఉండేలా చూసుకోవాలన్నారు. ఓటు వేసేందుకు వచ్చే మహిళలు, వృద్ధులతో పాటు అన్ని వర్గాల ప్రజలతో సత్ప్రవర్తనతో మెదలాలన్నారు. ఏదైనా పోలింగ్ కేంద్రం వద్ద శాంతి భద్రతల సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించి వాటిని నివారించేందుకు రూట్ ఆఫీసర్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులను కేటాయించామని ఆయా అధికారుల ఫోన్ నెంబర్లను ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని, సమస్యలు తలెత్తితే వెంటనే వారికి తెలపాలని సూచించారు. ప్రిసైడింగ్ అధికారి అనుమతి లేనిదే ఎట్టిపరిస్థితుల్లో పోలింగ్ కేంద్రంలోకి వెళ్లరాదని, వారు పిలిస్తేనే వెళ్లాలని సూచించారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డిసిపి లక్ష్మి నారాయణతో పాటు కేంద్ర బలగాల అధికారులు,పోలీసు అధికారులున్నారు.

# గిరిజన ప్రాంత అభివృద్ధే కాంగ్రెస్ అంతిమ లక్ష్యం



ప్రజాపక్షం/ కాగజ్ నగర్ రూరల్ : గిరిజన, ఆదివాసీ గూడల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని, బిజెపి అధికారంలోకి వస్తే దేశంలో శాంతి కరువు అవుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి ఆత్రం సుగుణ తరపున కాగజ్ నగర్ మండలంలోని కోయావాగు, నాగంపేట, బట్టుపల్లి, కడంబ, మోసంతో పాటు ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు శనివారం ఇంటింటా ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో 10 సంవత్సరాలుగా బిజెపి పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ గత పార్లమెంటు ఎన్నికలు అదిలాబాద్ ఎంపి స్థానం బిజెపి పార్టీకి ప్రజలు పట్టం కట్టినప్పటికీ ఈ ప్రాంతానికి ఎలాంటి అభివృద్ధి చేయలేదు అని అన్నారు. కేవలం మతాల పేరిట రాజకీయం చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఆదరించినట్టు కేంద్రంలో ఆదరించాలని కోరుతూ గడిచిన మూడు నెలల్లో ప్రజలకు అందుబాటులో 3 పథకాలను అమలు చేసి ఆగస్టు 15 లోపు 2 లక్షల రుణమాఫీ ఏకకాలం చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని తెలిపారు. మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో అదిలాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు సిద్దిక్, మండల కో ఆప్షన్ సభ్యులు మహబూబ్ ఖాన్, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు



ప్రజాపక్షం/జైనూర్ : అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు రావాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముఖీద్ అహేమద్ అన్నారు. శనివారం మండలంలోని జామ్ని గ్రామంలో పార్టీ జిల్లా నాయకుడు దుర్కే సుభాష్, గ్రామ నాయకుడు ఇర్వవర్ పరమేశ్వర్, మండల బృందం తో కలిసి సుగుణక్క కు మద్దతుగా ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అవగాహన ఉండి ప్రజల కొరకు అనేక పోరాటాలు చేసి సఫలీకృతమైన నిరుపేద కుటుంబానికి చెందిన ఆత్రం సుగుణక్క ను గెలిపించుకొని జిల్లా అభివృద్ధికి తోడుగా నిలుద్దామని పేర్కొన్నారు. సుగుణక్క ను బంపర్ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఇచ్చిన హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం, సిఎం రేవంత్ రెడ్డి దశల వారీగా అమలు చేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. బిఆర్ఎస్, బిజెపి రాజకీయ పార్టీల నుంచి కాంగ్రెస్ లో చేరిన వారంత కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాబోతోంది అని కాంగ్రెస్ పార్టీ లోకి రావడం జరిగిందని తెలిపారు. ఈ ప్రచారంలో ఎంపిటిసి అహేమద్ ఖాన్, పార గ్రామ అధ్యక్షుడు కుమ్ర భుజంగా, మండల ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# అంబులెన్స్‌లలో ఎసి సదుపాయం కల్పించాలి



ప్రజాపక్షం/మందమర్రి : మందమర్రి ఏరియా హాస్పిటల్ పరిధిలోని అన్ని డిస్పెన్సరీల అంబులెన్సులకు ఎసి సదుపాయం కల్పించాలని కోరుతూ హెచ్ఎంఎస్ యూనియన్ ఉపాధ్యక్షులు జె. శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ డాక్టర్ ఉషాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభివృద్ధిలో శ్రమిస్తున్న కార్మికులు, వారి కుటుంబ సభ్యులు తీవ్రమైన జబ్బులతో కానీ, ఇతర ప్రమాదాలతో కానీ ఆసుపత్రిలో చేరినప్పుడు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్, కరీంనగర్ ఆసుపత్రులకు తరలిస్తున్న సమయంలో వినియోగించే అంబులెన్స్‌లలో ఎసి, ఆక్సిజన్, వెంటిలేటర్, గ్లూకోజ్, ఇతర పరికరాలతో కూడిన నూతన అంబులెన్స్‌లను ఏర్పాటు చేయాలని అన్నారు. అంబులెన్స్‌లో అధునాతన వసతుల కొరకు శుక్రవారం హెచ్ఎంఎస్ యూనియన్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ సింగరేణి సి అండ్ ఎండికి వినతి ప్రతం ఇవ్వడం జరిగిందని అందులో భాగంగానే డిస్పెన్సరీలలో మెమోరాండం అందించడం జరిగిందన్నారు.

# 31 లోగా పరీక్ష ఫీజు చెల్లించాలి

ప్రజాపక్షం/కాగజ్ నగర్ రూరల్ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కాగజ్ నగర్‌లో ప్రస్తుతం డిగ్రీ 2వ సంవత్సరం సెమిస్టర్4, డిగ్రీ 3వ సంవత్సరం చదువుతున్న సెమిస్టర్6 విద్యార్థులు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈ నెల 31 లోగా పరీక్ష ఫీజు ఆన్ లైన్ లో చెల్లించాలని సెంటర్ కో ఆర్డినేటర్ తూదూరు దత్తాత్రేయ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సైన్స్, ప్రాక్టికల్ ఎగ్జామ్ రాయబోయే విద్యార్థులు అదనంగా ప్రాక్టికల్ ఫీజు చెల్లించాలని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సెమిస్టర్1 పరీక్ష ఫీజు రూ.500 అపరాధ రుసుం తో ఈ నెల 14వ తేదీ లోగా, రూ.1000 అపరాధ రుసుంతో ఈ నెల 22లోగా ఆన్ లైన్ ద్వారా ఫీజు చెల్లించేందుకు అవకాశం ఉందని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు సెల్ నం. 9866398678, 9494314314, 7382929651 లను సంప్రదించాలని తెలిపారు.

# కాగజ్‌నగర్ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ : కాగజ్ నగర్ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా టి. సురేందర్ రావు, ప్రధాన కార్యదర్శులుగా తిరుమలచారి, ఎం.డి మెహరాజ్, కోశాధికారిగా షఫీ ఉల్లా లను ఎన్నుకున్నారు. పూర్తి కార్యవర్గాన్ని జూన్ రెండో వారంలో ఎన్నుకోనున్నట్లు అధ్యక్షులు సురేందర్ రావు ఈ సందర్భంగా తెలిపారు. తోటి జర్నలిస్టుల సహకారంతో తమ హక్కులు, సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగల తిరుపతి, గంధం శ్రీనివాస్, అనంతుల సురేష్, డి. మహేష్, వార్ల మహేష్, వి శ్రీనివాస్, ఎం.డి ఇసాక్, ఎన్ రాజు, ఎన్ వీరేశం, ఈర్ల సతీష్ కుమార్, జె రాజు, సమీర్ పాల్గొన్నారు.

# వెలిచాల రాజేందర్‌ను గెలిపించాలి

ప్రజాపక్షం/వీర్నపల్లి : రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రం లో 17 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడింది మేమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసింది సోనియా గాంధీ సోనియమ్మ లేకపోతే ఈరోజు తెలంగాణ వచ్చేదా అని అన్నారు. చేతి గుర్తుకు ఓటు వెలిచాల రాజేందర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పని శివ రామకృష్ణ ,గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రమౌళి, ఎస్టి సెల్ అధ్యక్షులు హరిలాల్ నాయక్, సీనియర్ నాయకులు కాంతయ్య, దేవా రాజు, కుమార్, మల్లేశం, లెంకల రాజు, రాములు,లెంకల లక్ష్మణ్, మదన్, మాజీ సర్పంచ్ దినకర్, దార్ల తిరుపతి, మండల నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలింగ్‌కు సర్వం సిద్ధం



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నాల్గవ విడతలో పెద్దపల్లి లోక్ సభ స్థానానికి పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం చేశామని పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి మే 13న పెద్దపల్లి, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు, మంథని, మంచిర్యాల , బెల్లంపల్లి, చెన్నూర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనున్నదని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానంలో మొత్తం 15 లక్షల 96 వేల 430 మంది ఓటర్లు, 1462 మంది సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని అన్నారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో అత్యవసర సర్వీసుల కింద 1557 మంది ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్నారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో ఓటర్లందరికి ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో 139 లోకేషన్ లలో 221 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను, 38 వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, ఇక్కడ ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అన్నారు.

## చేయి చేయి కలుపుదాం, విజయ పతాకాన్ని ఎగరేద్దాం



**ప్రజాపక్షం/బైంసా :** మండలంలోని కామోల్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ గడపగడపకు బీజేపీ గుండె గుండెకు మోడీ అని నినదిస్తూ,చేయి చేయి కలిపి,అందరం సమిష్టిగా కృషి చేసి ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానాన్ని నరేంద్రమోడీకి బహుమతిగా అందిద్దామని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్క కార్యకర్త సమన్వయంతో పని చేస్తు మోడీని మరోసారి ప్రధాని చేయడంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,జడ్పిటిసి,ఎంపీపీ,వైస్ ఎంపీపీ,సీనియర నాయకులు వివిధ మోర్చల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌ను అరెస్ట్ చేయాలి

**ప్రజాపక్షం/బైంసా :** హనుమాన్ దీక్ష స్వాములపై పోలీసులు పెట్టిన కేసులను బేషరతుగా ఎత్తివేయాలని వారిని వెంటనే విడుదల చేయాలని బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోస్లే మోహన్ రావ్ పటేల్ హెచ్చరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలో భాగంగానే 23 మందిని జైలుకు పంపిచారన్నారు. రెండు పార్టీలు తోడు దొంగలుగా వ్యవహరిస్తూ అమాయకమైన హిందూవులపై కేసులు పెట్టారన్నారు. మా హనుమాన్ స్వాములపై కేసులు తక్షణమే ఉపసంహారించుకోవాలని లేని పక్షాన ముధోల్ నియోజకవర్గ బంద్‌కు పిలుపునిస్తామన్నారు. బాధిత కుంటుంబలకు అండగా ఉంటానని తెలిపారు.

## గదర్ ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీనీ గెలిపించండి



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓటు వేసి ఆత్రం సుగుణ నీ అదిలాబాద్ ఎంపీ గా గెలిపించాలని వెన్నెల ప్రజపలను కోరారు.నిర్మల్ మండల ముజ్గి గ్రామములో ఉపాధి హామీ పనుల వద్ద గద్దర్ గారి బిడ్డ వెన్నెల నిర్మల్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి, నిర్మల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంబరి గంగధర్, రియల్ ఎస్టేట్ సత్యనారాయణ, దేవన్న, గజ్జన్న, మధు, వాసవి, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తీర్చిన మున్సిపల్ చైర్మన

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మున్సిపాలిటీ,ఎనిమిదో వార్డులో బోరు మోటార్ మరమ్మతులు చేసి త్రాగునీటి సమస్యతీర్చారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజు రా సత్యం మాట్లాడుతూ,మున్సిపాలిటీలో తాగునీటి ఎద్దడి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు.ఈ మేరకు,శనివారం మున్సిపాలిటీలోని,ఎనిమిదో వార్డ్ విద్యానగర్లో,త్రాగునీటి సమస్య తలెత్తకుండా,పాడైన బోరు మోటర్ ను మరమ్మతులు చేపించి,సమస్య తీర్చామని తెలిపారు.కార్యక్రమంలో ఆయన వెంట ఆ వార్డు కౌన్సిలర్ మాజీ వైస్ చైర్మన్ అబ్దుల ఖలీల్ నాయకులు షౌకత్‌పాషా, తూము చరణ్, జక్కుల మహేందర్, రోహిదాస్ తదితరులు ఉన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల విధులను నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** పార్లమెంట్ ఎన్నికల విధులను నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొనబోయే నిర్మల్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని అధికారులకు అవగహన సమావేశం నిర్వహించారు.అధికారులకు ఎన్నికల్లో పాటించవలసిన నియమ నిబందనల పై అవగహన కల్పించారు.పోలింగ్ కు ఒకరోజు ముందు ఉదయం సకాలంలో ఈవీఎం పంపిణీ కేంద్రానికి వచ్చి అన్ని రకాల ప్రక్రియలు పూర్తిచేసి మధ్యాహ్న సమయానికల్లా పోలింగ్ కేంద్రాలకు బయలుదేరాలని ఆదేశించారు.పోలింగ్ జరిగే సమయంలో నిర్దేశించిన డేటా ఎంట్రీ యాప్ లో సమయానికి పోలింగ్ శాతానికి సంబందించిన వివరాలను పంపవల్సిందిగా ఆదేశించారు.పోలింగ్ జరుగుతున్న సమయంలో ఈవీఎం యంత్రాలలో ఏవైనా సంకేతిక సమస్యలు తలెత్తి పోలింగ్ నిలచిపోతే పోలింగ్ ను తిరిగి త్వరితగతిన ప్రారంభించేందుకు అన్ని చర్యలు చేపటాలని తెలిపారు.ఎన్నికల ప్రక్రియలో భాగంగా నిర్వహించే అన్ని రకాల రిజిస్టర్లు,ఫారాలు నింపుటపై అవగహన కల్పించారు.రిజిస్టర్లు,ఫారలు నింపే క్రమంలో ఎటువంటి తప్పులు లేకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బందికి గానీ,ఓటర్లకు గానీ అనారోగ్య సమస్యలు ఏర్పడితే అత్యవసర వైద్య సిబ్బంది,మందులు అందుబాటులో ఉంచామని తెలిపారు.పోలింగ్ కేంద్రాల సమీపంలో రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఆహార పదార్థాలు,త్రాగునీరు,మజ్జిగ వంటివి పంపిణీ చేయకుండా చూడాలని ఆదేశించారు.పంచాయతీ కార్యదర్శులు పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటును పర్యవేకించాలని తెలిపారు.అనంతరం పర్యవేక్షించాలని తెలిపారు.అనంతరం మాస్టర్ ట్రైనర్లు ఎన్నికలపై సిబ్బందికి ఎన్నికల విధులపై అవగహన కల్పించారు.ఈ సమావేశంలో ఆర్డీవో రత్న కళ్యాణి, మాస్టర్ ట్రైనర్లు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్,సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు, ఎంపీడీవోలు, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించండి



**ప్రజాపక్షం/మామడ :** మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సుంకిశాల హన్మగౌడ్ మాజీ సర్పంచ్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ దేశం కోసం నెహ్రు,ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీలు వారి నిండు ప్రాణాలు భలి ఇచ్చారు అన్నారు.కాంగ్రెస్ పార్టీ పనికి ఆహార పతకం ద్వారా గ్రామంలో పేద ప్రజలకు ఉపాధి కల్పిస్తుంది అన్నారు.కాంగ్రెస్ పార్టీ పంచ వర్ష ప్రణాళిక ద్వారా అభివృద్ధి చేస్తుంది అన్నారు.బీజేపీ ప్రజలకు కులం మతం పేరిట విభజిస్తే కాంగ్రెస్ పార్టీ భారత్ జోడో పేరిట ప్రజలను ఐక్యం చేస్తుంది అన్నారు.కావున ఈదేశం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటేసి ఆత్రం సుగుణని భారీ మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి చేయాలనీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జల్లా నాయకులు ఎఫ్.ఎ.సి.ఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమర వేణి నర్సాగౌడ్, ముడుసు సత్యనారాయణ, పాకాల రాంచంధర్, మండల ముఖ్యనాయకులు మాజీ సర్పంచ్ రాథోడ్ రాందాస్, మాజీ ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, కమల్ కోట్ ముత్యం రెడ్డి, మండల రేఖ్య నాయక్, మాజీ సర్పంచ్, ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలంటూ బైక్ ర్యాలీ



**ప్రజాపక్షం/ముత్తారం :** బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వరు అన్నను భారీ మెజార్టీతో గెలిపించాలంటూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పోతుపెద్ది కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు, ముత్తారం, అడవి శ్రీరాంపూర్ గ్రామాలతో పాటు తదితరు గ్రామాల్లో కిషన్ రెడ్డి, వైస్ ఎంపీపీ రవీందర్ రావు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తూ గ్రామ గ్రామాన పెద్దపెల్లి ఎంపీగా కొప్పుల ఈశ్వరుని భారీ మెజార్టీతో గెలిపించాలంటూ ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూఅమలుకాని ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి తగిన ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని, ప్రజా సమస్యలపై పార్లమెంటులో ప్రజల తరపున గొంతెత్తాలంటే.. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్ అన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు నమ్మి మోసపోవద్దని వారు పిలుపునిచ్చారు.ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు నరేడ్ల రమేష్, పూదరి మహేందర్, కట్కూరి రాజిరెడ్డి, డాక్టర్ సదానందం, బొమ్మిడి మల్లేష్, డాక్టర్ స్వామి,నరెడ్ల సంపత్, ఇందారపు లక్ష్మి , మాజీ వార్డు సభ్యులు నారెడ్ల నర్సమ్మ రమేష్, దాసరి దామోదర్ గౌడ్, అనంతుల రవీందర్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇవిఎం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన ఎస్‌పి



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉందని జిల్లా ఎస్‌పి సురేష్ కుమార్ తెలిపారు. శనివారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఈవిఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఆయన పరిశీలించారు. అదేవిధంగా బందోబస్తుకు సంబంధించి జిల్లాకి వచ్చినటువంటి పోలీస్ సిబ్బంది యొక్క వసతి సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం నాడు జరిగే ఎన్నికలలో భాగంగా పటిష్ట బందోబస్తు ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధమని, కనుక ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ప్రజలంతా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రశాంత వాతావరణం కల్పించి పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని భద్రత ఏర్పాట్లు చేశామని తెలియజేశారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని తెలిపారు.

## మూగబోయిన మైకులు... ప్రచారానికి తెర

**ప్రజాపక్షం /కాగజ్ నగర్ రూరల్ :** గత కొన్ని రోజులుగా హోరెత్తించిన మైకులు ఒక్కసారిగా మూగబోయాయి. ఎన్నికల ప్రచారానికి తెర పడింది. శనివారం సాయంత్రం 5 గంటలతో ప్రచారపర్వానికి తెరపడింది. నేతలందరూ చివరి నిమిషం వరకూ సర్వశక్తులను ఒడ్డి ప్రచారం చేశారు. గల్లీలన్నీ ప్రచార రథాలతో, పార్టీల పాటలతో, నేతల ప్రసంగాలతో మారుమోగిపోగా.. ప్రచారం సమయం శనివారం ఐదు గంటలతో ముగిసిపోవటంతో.. ఒక్కసారిగా ప్రశాంతంగా మారిపోయాయి. పల్లెలు, పట్టణాల్లోని వాతావరణమంతా ఎడతెరపిలేకుండా కురిసిన జోరు వాన వెలిస్తే ఎలా ఉంటుందో అలా మారిపోయింది. ఇక ప్రచారానికి తెరపడటంతో పార్లమెంట్ ఎన్నికల పర్వం కీలక ఘట్టానికి చేరుకుంది. ఈనెల 13న జరుగనున్న పోలింగ్ కోసం ప్రతి ఒక్కరూ ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. పోలింగ్ నేపథ్యంలో భద్రత కట్టుదిట్టం చేశారు. మరిన్ని ఆంక్షలు అమల్లోకి రానున్నాయి.

## ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్న రైతన్నలు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లా కేంద్రంలో వేసవి కాలం ముగింపుకు రావడంతో రైతులు వచ్చే వానాకాలం కోసం రైతులు భూములను సాగుచేస్కుంటున్నారు.ఈ సారైనా వర్షాకాలంలో సరైన సమయంలో వానలు కురిసి రైతన్నలు ఎదురు చూస్తున్నారు.ఇది ఇలాగ ఉండగా వ్యాపారం దుకాణాల్లో అక్షయ తృతీయ కు పలు సీడ్స్,ఫర్టిలైజర్స్ అందుబాటులో కి వచ్చాయని నిర్మల్,బైంసా లో పలు దుకాణాలలో అక్షయ తృతీయ రోజున రైతులతో ముహూర్తం చేసి తదనంతరం రైతున్నలకు,శాలువాలతో సన్మానం చేశారు.రైతు బాగుంటేనే మనం బాగుంటామని దేశం బాగుంటుందని రైతు దేశానికి వెన్న ముక్క అని రైతులకు అన్నిరకాల విత్తనాలను అందుబాటులో ఉంచుతామని చెప్పారు.వ్యవసాయ శాఖ కూడా మాకు ఏప్పటికప్పుడు అందుబాటులో ఉంటున్నారని అన్ని రకాల విత్తనాలను అందుబాటులో ఉంచాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు.

## ప్రజలకు కాంగ్రెస్ ఇచిన ప్రతి హామీ నెరవేర్చుతుంది

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఆదిలాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ అక్క గెలుపు తోనే ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి సాధ్యం అవుతుందని నిర్మల జిల్లా ఎన్ ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు ఎంబడి.రాజేష్ జిల్లా పార్లమెంట్ ఎన్నికల ప్రచార చివరి రోజున నిర్మల్ పట్టణము లోని వివిధ ప్రాంతాల్లో వారు విస్తృతంగా ప్రచారం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేతుందుని తెలంగాణ రాష్ట్రం లో ఉన్న 17 పార్లమెంట్ స్థానాల గెలుపే లక్ష్యంగా ఎన్ ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షులు,ఎమ్మెల్సీ బలమురి.వెంకట్ సారథ్యంలో ముందుకు వెళ్దాం అన్నారు.

## నిర్మల్ పోలీస్‌స్టేషన్ వద్ద ఆటో డ్రైవర్లు ఆందోళన



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** అకారణంగా ఆటో డ్రైవర్ల పై దాడి చేసి గాయపరిచిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకొని వెంటనే వారిని అదుపులోకి తీసుకోవాలని నిర్మల్ ఆటోవాలలు శనివారం ఉదయం నిర్మల్ పట్టణ పోలీస్ స్టేషన్ ముందర ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నినాదాలు చేశారు. ఆటో డ్రైవర్లు ఆటో వాడాలంటే కొంతమందికి చులకనగా ఉందని తమ యూనియన్ ఆధ్వర్యంలో చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణ సీఐ అనిల్ కుమార్ కు ఫిర్యాదు అందజేసిన ఆటో వాలలు ఈ సందర్భంగా మాట్లాడుతూ అకారణంగా తమ డ్రైవర్ల పై దాడి చేసిన వారిని వెంటనే గుర్తించి కఠినమైన రీతిలో శిక్షలు పడేలా చూడాలన్నారు.లేనియెడల తమ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. నిర్మల్ పట్టణంతో పాలు పరిసర ప్రాంతాలలో రాత్రింబవళ్లు ప్రజలకు స్థానిక ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న తమ పట్ల ఈ విధంగా ప్రవర్తించడం సరికాదని పేర్కొన్నారు. వెంటనే దుండగులను అదుపులోకి తీసుకొని చట్టరీత్య కఠినమైన చర్యలు తీసుకొని శిక్షలు వేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళనలను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ గూటికి తాజా మాజీ సర్పంచ్



ప్రజాపక్షం/రామగిరి : పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలం లోని జూలపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ బోల్లపల్లి శంకర్ గౌడ్ మాజీ ఎంపీపీ కోలేటిమారుతి ఆధ్వర్యంలోశనివారం మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ సర్పంచ్శంకర్ గౌడ్ కు మంత్రి శ్రీధర్ బాబు పార్టీ కండువా కప్పికాంగ్రెస్ పార్టీలకు ఆహ్వానించారు.

## క్రీడాకారులను అభినందిన హెచ్‌సిఏ అధ్యక్షులు



ప్రజాపక్షం/రామగిరి : పెద్దపల్లి జిల్లాకు సంబంధించిన సమ్మర్ కోచింగ్ క్రీడాకారులను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు హర్షణపల్లి జగన్ మోహన్ రావు అభినందించారు. ఏప్రిల్20 నుండి మే20 వరకు పెద్దపల్లి జిల్లా కి సంబంధించి సమ్మర్ కోచింగ్ క్యాంపు గోదావరిఖనిలో ఏర్పాటు చేసిన విషయం విదితమే. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభ ను వెలికి తీయడానికి ఈ క్యాంపులు దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఆగమ రావు, క్యాంపు ఇంచార్జి డి.కిరణ్ కుమార్ యాదవ్, కోచ్ ఏం. సురేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వంశీకృష్ణ గెలుపు ఖాయం

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : రాజకీయ చతురుడు మంత్రి శ్రీధర్ బాబు బలం. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీ లు . ఏడుగురు శాసనసభ్యుల బలం మే పెద్దపల్లి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ విజయం సాధించడం కాయం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్పీ రాజయ్య గౌడ్ అన్నారు, శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాకా వెంకటస్వామి నాలుగు సార్లు ఎంపీగా కేంద్ర మంత్రి. ఒక్కసారి వారి తండ్రి ఎంపీగా ఈ ప్రాంత అభివృద్ధిలో ముఖ్య పాత్ర వహించారు.కాంగ్రెస్ పార్టీ తరపున పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలిపించాలి అన్నారు, ఈ విలేకరుల సమావేశంలో నాయకులు మాటూరి రవి. నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి

ప్రజాపక్షం/చందుర్తి : కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని చందుర్తి సింగిల్ విండో మాజీ చైర్మన్ అంచ రాంరెడ్డి అన్నారు.మండలం లోని ఆశిరెడ్డి పల్లె గ్రామం లో శనివారం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ ఈనెల 13 న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ను చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొజ్జ దేవయ్య, బొజ్జ మల్లేశం, గుంటుక అనిల్, ఈగ రమేష్, కుడుకల మోహన్,ఊరడి రాజు, బొజ్జ తిరుపతి,బొజ్జ ఆశల తిరుపతి,బొజ్జ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీతోనే అవినీతి రహిత పాలన

ప్రజాపక్షం/ముత్తారం : మోదీ తోనే అవినీతి రహిత పాలన ఉంటుందని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మడిపోజు వెంకటరాజ్యం శనివారం ముత్తారం మండలం లోని ఖమ్మం పల్లి గ్రామంలో వెంకటరాజ్యం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ముత్తారం మండలంలోని, ఖమ్మంపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని శుక్రవారంపల్లి , జిల్లెల్లపల్లి గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ఇంటింటి ప్రచారం నిర్వహించి ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి శ్రీనివాస్ కి తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వెంకటరాజ్యం మాట్లాడుతూ భారాస, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాయని, కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిందని అన్నారు. అలాగే ఎక్కడికి వెళ్లినా ప్రజలు బిజెపి పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారని బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థిగా గోమాత శ్రీనివాస్ ను అధిక మెజార్టీతో గెలిపించుకొని పెద్దపల్లి పార్లమెంటును అభివృద్ధి చేసుకుందామన్నారు. ప్రపంచ దేశాలు మొత్తం మోదీ వైపు చూస్తున్నారని అన్నారు. ఉగ్రవాదం అణచివేసి రామ రాజ్యం స్థాపనకు కృషి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రజలు మరోసారి మోసపోవద్దని కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజలు కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని కోరారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని అన్నారు. మోదీ సంక్షేమ ఫలాలు అన్ని వర్గాల వారికి అందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో దేవునూరి కొమురయ్య పాల్గొన్నారు.

# రెండు కోట్ల పైగా నగదు జప్తు...

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు 2 కోట్ల 12 లక్షల 23 వేల 742 రూపాయలను జప్తు చేసి, సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ 2 కోట్ల 5 లక్షల 72 వేల 242 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో* 13 లక్షల 80 వేల 460 రూపాయలు,చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 12 లక్షల 96 వేల 750 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 61 లక్షల 77 వేల 722 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 19 లక్షల 5 వేల 20 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు. రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 33 లక్షల 44 వేల 790 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి 32 లక్షల 14 వేల 790 రూపాయలు, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 45 లక్షల 61 వేల 690 రూపాయలు జప్తు చేయగా ఆధారాలను పరిశీలించి 43 లక్షల 1 వేయి 690 రూపాయలు, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 25 లక్షల 57 వేల 310 రూపాయలు జప్తు చేయగా ఆధారాలు పరిశీలించి 22 లక్షల 95 వేల 810 రూపాయలు నగదును విడుదల చేశామని అన్నారు.సరైన ఆధారాలు సమర్పించని కారణంగా 6 లక్షల 51 వేల 500 రూపాయలు విడుదల చేయలేదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.

# నాలుగు గ్యారంటీలను నెరవేర్చాం మిగిలిన రెండిటిని నెరవేరుస్తాం

* పదేళ్ల లో బిఆర్ఎస్ దోచుకున్నదే తప్ప పేదవారికి చేసింది ఏమీ లేదు
* అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం
* దేవుడి పేరు చెప్పుకొని ఓట్లు అడుగుతున్నారు దేవుడు గుండెల్లో ఉండాలి
* బుగ్గారం పోచమ్మ తల్లిని మొక్కి వచ్చాను, సేవ చేయడానికి మీ అప్పుడుగా ముందుంటాను
* ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ప్రజాపక్షం/బుగ్గారం : జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని గడి లో శనివారం ఆత్మీయ మహిళా సమ్మేళనం సభ నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఇచ్చిన ఆరు గ్యారంటీలలో నాలుగు గ్యారంటీలను నెరవేర్చామని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో వాళ్ళు అరాచకాలు ఆర్థిక దోపిడీ తప్ప పేదవారికి చేసింది ఏమీ లేదంటూ ఆరోపించారు. అదేవిధంగా ధర్మపురి నియోజకవర్గంలోని అర్హులందరికీ పార్టీలతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని పేర్కొన్నారు. కొంతమంది దేవుడి పేరు చెప్పుకొని ఓట్లు అడుగుతున్నారని, దేవుడు గుండెల్లో మన ఆత్మల్లో ఉండాలన్నారు. ఓటు అనేది మనకు సేవ చేసే వారికి వేయాలని తెలిపారు. వచ్చేటప్పుడు బుగ్గారం పోచమ్మ తల్లిని మొక్కుకొని వచ్చాను సేవ చేయడానికి రాజకీయంలో ఉన్నానని మీరు ఆశీర్వదిస్తే ఎమ్మెల్యేగా మీ ముందుకు వచ్చానని తెలిపారు. అదేవిధంగా నన్ను ఆశీర్వదించినట్లుగానే గడ్డం వంశీని ఆశీర్వదించి సోమవారం జరిగే పార్లమెంట్ ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల అధ్యక్షుడు వేముల సుభాష్, ఉపాధ్యక్షుడు నాగునూరి నర్స గౌడ్, ధర్మపురి నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి సిగిరి అంజి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడేపు లింగన్న, జంగా శ్రీనివాస్, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తాం...

ప్రజాపక్షం/కోరుట్ల : జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లోని జువ్వాడి భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు జువాడి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక వెనుకబాటు తనానికి గురవుతున్న బలహీన వర్గాల కోసం మోదీ పదేళ్ల కాలంలో అర శాతం రిజర్వేషన్ పెంచరా అని నిలదీశారు. పదేళ్లలో మోదీ అరశాతం కూడా అదనపు రిజర్వేషన్ కల్పించలేదని బిజెపి బలహీన వర్గాల ప్రజలకు ఈ.డబ్ల్యూ.ఎస్ కోటాలో పోటీలో పాల్గొనే అవకాశం లేకుండా చేసిందని విమర్శించారు. బలహీన వర్గాల వ్యతిరేక పార్టీ బిజెపి అని ధర్మపురి అరవింద్ మత విద్వేషాలు రెచ్చగొట్టడం మినహా చేసిన అభివృద్ధి ఏమీ లేదని అన్నారు. అరవింద్ ఐదేళ్ల నుండి గల్ఫ్ కార్మికుల సౌకర్యం కోసం పాస్ పోర్ట్ కార్యాలయం, బీడీ కార్మికుల కోసం పీఎఫ్ భవనం ఏర్పాటు చేయాలని ఆలోచన కూడా రాలేదని పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని అరవింద్ రైతులకు బాండ్ పేపర్ రాసిచ్చి ఐదేళ్ల గడిచినప్పటికీ ఇప్పటివరకు ఇచ్చిన హామీ నెరవేర్చలేదని అన్నారు. శ్రీరాముడికి ప్రతిరూపమైన వెంకటేశ్వర స్వామి తిరుపతికి వెళ్లే రైలు కరీంనగర్ కు వస్తుందని దానిని జగిత్యాల నుండి నిజామాబాద్ వరకు పొడిగించాలని ఆలోచన లేకపోవడం అరవింద్ పనితీరుకు నిదర్శనమని అన్నారు. నిజామాబాద్ పట్టణం స్మార్ట్ సిటీగా ఎంపిక చేసేందుకు అన్ని అర్హతలు ఉన్న ఎంపిక చేయడంలో వైఫల్యం చెందాడని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అసెంబ్లీ ఎన్నికల్లో అరవింద్ బిఆర్ఎస్‌తో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా ఓట్లు చీల్చి బిఆర్ఎస్ ఎమ్మెల్యేను గెలిపించాలని కోరుట్ల, జగిత్యాలలో బిఆర్ఎస్ గెలుపునకు అరవింద్ కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ కుల గణన చేపట్టి జనాభా ప్రతిపాదికను నిధులు కేటాయిస్తామని, చక్కెర కర్మాగారం పునః ప్రారంభానికి కట్టుబడి ఉందని వెల్లడించారు. కరీంనగర్ నుండి పోటీ చేయాలని పార్టీ ఆదేశించిన రాజకీయ జన్మనిచ్చిన జగిత్యాల జిల్లా ప్రజలకు సేవ చేసేందుకు నిజామాబాద్ పార్లమెంట్ నుండి బరిలో నిలవడం జరిగిందని ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరిందని బిఆర్ఎస్, బిజెపి ఎన్ని కుట్రలు పన్నినా నిజామాబాదులో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని నిజామాబాద్ గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## భారతీయ జనతా పార్టీ దేశానికి ఘనత

ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నిజామాబాద్ పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అర్విందా ధర్మపురికి మద్దతుగా శనివారం రోజున జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. భోగ శ్రావణి ఆధ్వర్యంలో జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామంలో స్థానిక మహిళలతో కలిసి నరేంద్ర మోదీ అభివృద్ధి,సంక్షేమ పథకాలను గురించి వివరించి, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుపై ఓటువేసి నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అరవింద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ఇంచార్జి, న్యాయవాది మ్యాదరి అశోక్, నాయకులు మ్యాదరి శ్రీనివాస్, సల్ల రమేష్, భాస్కర్, రాకేష్, తిరుపతి, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గాం ప్రజలు అండగా నిలిచి ఎంపీగా గెలిపించండి



ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : అంతర్గాం ఒడ్డేర కాలనీలో నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి శనివారం రోజున ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. మహిళలు, యువకులు, వృద్ధులను ఆప్యాయంగా పలుకరిస్తూ ఓటు వేయాలని జీవన్ రెడ్డి అభ్యర్థించారు. స్థానికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పోటీ చేయాలనీ పార్టీ ఆదేశించినా రాజకీయ జన్మ నిచ్చిన జగిత్యాల ప్రజలకు సేవ చేయాలని నిజామాబాద్ పార్లమెంట్ నుండి పోటీ చేస్తున్నానని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది అభివృద్ధి చేయాలనే సంకల్పం ఉందాని, అభివృద్ధి అయినా సంక్షేమం అయినా కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్నారు. దసరాలోగా అంతర్గాం హనుమాన్ ఆలయ నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేయిస్తా అని హామీ ఇచ్చారు. ఒడ్డేర కాలనీలోని సీతారాముల ఆలయానికి 50 లక్షలు మంజూరు చేసిన, సీతారాముల ఆలయానికి 20 లక్షలతో సీసీ రోడ్డు వేయించిన, ఇల్లు లేని వారికి ఇళ్లు కట్టించే బాధ్యత నాది అని జీవన్ రెడ్డి భరోసా నిచ్చారు. బై పాస్ రోడ్డు వేసి, అంతర్గాం అభివృద్ధికి కృషి చేసిన అని గుర్తు చేశారు. జితేందర్ రావు అంతర్గాంలో సబ్ స్టేషన్ కావాలంటే ఏర్పాటు చేసినం, గీతా కార్మికులకు ఉపాధి కల్పించేందుకు ఈత వనం పెట్టించిన ఘనత జితేందర్ రావుది అన్నారు. తెలంగాణ ఉద్యమం పోరాడితే తెలంగాణ కోసం ముదు రోజులు జైల్ లో ఉన్నానని, సంజయ్ కుమార్ జైల్ కు పోయిండా, బిజెపి నాయకులు పోయిండ్రా అని ప్రశ్నించారు. జీవన్ రెడ్డి ది లోకల్ ఏ సమస్య ఉన్న పరిష్కరించేందుకు జీవన్ రెడ్డి అందుబాటులో ఉంటారు. ప్రజలు అందరు చేతి గుర్తుకు ఓటు వేసి, జీవన్ రెడ్డిని గెలిపిస్తామని నినదించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మండల కాంగ్రెస్ నాయకులు, అంతర్గాం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో మనకోసం కొట్లాడేది వినోదన్ననే



ప్రజాపక్షం/గంగాధర : పార్లమెంటు ఎన్నికలలో భాగంగా గంగాధర మండలం కొండన్నపల్లె, ఉప్పరమల్యాల గ్రామంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శనివారం ఉపాధి హామీ కూలీలను కలిసి మాట్లాడారు. బిజెపి కాంగ్రెస్ పార్టీల అబద్ధపు హామీలను ఎండగడుతూ కెసిఆర్, వినోద్ కుమార్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఢిల్లీలో మన కోసం కొట్లాడేది వినోదన్ననే అని, అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలన్నారు. కరీంనగర్ ఎంపిగా బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గట్టుభూత్కూర్ మాజీ సర్పంచ్ విజేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గంగాధర్, మధుసూదన్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఈశ్వర్‌ను గెలిపించండి



**ప్రజాపక్షం/ సుల్తానాబాద్ :** పెద్దపల్లి పార్లమెంట్ బిఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ శనివారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసల తో పాటు పలు గ్రామాల్లో బిఆర్‌ఎస్ యూత్ లీడర్లు పురం రమణ, వేయికళ్ల నరేందర్ ల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ ప్రచారం నిర్వహించడం జరిగిందన్నారు. కారు గుర్తుకు ఓట్లు వేసి, పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట రాజేశం పలువురు ఉన్నారు.

## వంశీ కృష్ణను గెలిపించండి



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ పట్టణంలోని పార్లమెంటు ఎన్నికల ప్రచారం 6,9,12 వార్డులో శనివారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ పదేళ్ల అధికారంలో ఉన్న కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నార్నారు. గడ్డం వంశీ కృష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణ, భవిష్యత్తుకై నరేంద్ర మోదీని బలపరచండి



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థికి మద్దతుగా ఉపాధి హామీ కూలీలను బిజెపి రాష్ట్ర యువ నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ శనివారం కలిసి ఓట్ల అభ్యర్థించారు.సుల్తానాబాద్ మండలం ఐతరాజ్ పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీలను కలిసి ఈ నెల13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఎర్రం సంతోష్ రెడ్డి,యెల్లంకి రాజన్న,గుడల కిరణ్, మడ్డి సాయికిషోర్, శానా గొండ తిరుపతి చారి,దొంతగోని హరీష్, దుర్శేట్టి అరవింద్, తొంటి ప్రవీణ్, జాతరగొండ సంపత్, కొత్తూరి సాయి,వీర్ల రమేష్,నెరెళ్ళ రవి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యువ సమ్మేళనం

**ప్రజా పక్షం/రామకృష్ణాపూర్ :** బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు పోతాయని చెన్నూరు ఎంఎల్‌ఏ గడ్డం వివేక్ వెంకస్వామి అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎంఎన్ఆర్ గార్డెన్‌లో యువ సమ్మేళన కార్యక్రమం పెద్ద సంఖ్యలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్‌సి బల్మూరి వెంకట్, తీన్మార్ మల్లన్న, చెన్నూర్ ఎంఎల్ఏ వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం వస్తే ఉన్న రిజర్వేషన్లు తొలగిస్తారని, వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే కొత్త మార్గంని తెరమీద తీసుకొచ్చారని, వాటి వల్ల చివరి ఎలక్షన్ ఇదే అవుతుందన్నారు. నోట్లు రద్దు చేస్తానని చెప్పి ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు జమ చేస్తానని చెప్పి మోదీ సర్కార్ మోసం చేసిందని, పదేళ్ల అధికారంలో వున్నా బిఆర్ఎస్ ధరణి పేరుతో పేదల, రైతుల భూములు లాక్కుందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు. బిజెపి, బిఆర్ఎస్ రెండు ఒకటేనని,



కాంగ్రెస్ పార్టీ యువకులకు అవకాశం ఇచ్చిందని, గడ్డం వంశీకృష్ణను గెలిపిస్తే సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తిగా పార్లమెంట్లో తన గలాన్ని వినిపిస్తారని, యువకులంతా ఏకమై భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ మాజీ ఎంఎల్ఏ నల్లాల ఓదెలు, మాజీ ఎంఎల్‌సి వెంకట్రావు, నాయకులు పల్లె రాజు, రఘునాథ్ రెడ్డి, గోపతి రాజయ్య, అబ్దుల్ అజీజ్, యాకుబ్ అలీ, గోపతి బానేష్, శ్రీనివాస్, గాండ్ల సమ్మయ్య, సుధాకర్, మల్లయ్య, శివ కిరణ్, సత్య పాల్, కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రక్షణతో కూడిన ఉత్పత్తి సింగరేణి లక్ష్యం



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం అని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం అన్నారు. శనివారం మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, ఏరియా జనరల్ మేనేజర్ బి. సంజీవరెడ్డి లు శ్రీరాంపూర్ ఉపరితల గనిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపరితల గని క్వారీ, వ్యూ పాయింట్, పని ప్రదేశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. గని అధికారులు, సిఆర్ ఆర్, జివిఆర్ ఓబి కాంట్రాక్టు కంపెనీ ప్రతినిధులతో చైర్మన్ ఓబి తొలగింపు, బొగ్గు ఉత్పత్తుల కోసం చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాంపూర్ కు 202425 ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన ఓబి, బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను సాధించాలని, ఉపరితల గనులలో ఓబి కాంట్రాక్ట్ కంపెనీ వారు తమ రోజు వారి ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాబోవు వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, క్వారీలో నీరు నిల్వకుండా తగు చర్యలను తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ఉపరితల గనులలో పనిచేస్తున్న ఉద్యోగులకు తగినన్ని ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ఉపరితల గని విస్తీర్ణం కొరకు 162.45 హెక్టార్ల అటవీ భూమిని స్వాధీన ప్రక్రియను వేగవంతం చేసి గనిని విస్తరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం పురుషోత్తమ రెడ్డి, శ్రీరాంపూర్ గని ప్రాజెక్ట్ ఆఫీసర్ టి. శ్రీనివాస్, గని ఇంచార్జ్ మేనేజర్ శ్రీనివాస్, సర్వే అధికారి సంపత్ పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలు చేయవద్దు

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** బైంసా పట్టణంలో కొందరు అలజడి సృష్టించటానికి ప్రయత్నం చేస్తు,అసత్య ప్రచారాలు చేసి అల్లర్లు సృష్టించాలని చూసి, బైంసా పట్టణంలో హనుమాన్ స్వాములు కేటీ ఆర్ పై దాడి చేసిన వారిని అవాస్తవం అన్నారు. తేది 09.05.2024 రోజు సాయంత్రం 7 గంటల ప్రాంతంలో బైంసా పట్టణంలోని కుబీర్ అడ్డ చౌక్ వద్ద టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షోకి వచ్చిన సందర్భంగా మాట్లాడుతున్నప్పుడు కొందరు వ్యక్తులు కేటీ ఆర్‌కి వ్యతిరేకంగా ప్లాకార్డులు చూపించి నిరసన వ్యక్తం చేశారు అన్నారు. రోడ్ షో ముగిసిన తర్వాత వద్ద కేటీ ఆర్ వెళ్లిన తర్వాత నిరసన తెలిపిన వ్యక్తులు అక్కడే జన సమూహంలో ఉన్న ఇద్దరు వ్యక్తుపై కర్రలతో, ప్లాకార్డు, ఇనుప రాడ్లతో దాడి చేయంచగా, ఒక వ్యక్తికి తీవ్రమైన రక్తపు గాయలైనాయి. వెంటనే అతనికి ఆసుపత్రికి తరలించి, గాయపడిన వ్యక్తి యొక్క తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు. బైంసా పోలీసు అధికారుల కేసు నమోదు చేసి, సిసి పుటేజ్ ఆధారంగా అ వ్యక్తి పై దాడి చేసిన వ్యక్తులను గుర్తించి 23 మందిని అరెస్టు చేసి శుక్రవారం ఉదయం రిమాండ్‌కు తరలించడం జరిగిందని అన్నారు. దాడి చేసిన వారిలో కొందరు మాల దారులైన స్వాములు కూడా ఉన్నారు. కేటీఆర్ సభలో అల్లజడి సృష్టించిన వారిపై కేసు బైంసా ఏ.ఎస్.పి కాంతిలాల్ పాటిల్ పర్యవేక్షణలో దర్యాపు జరుగుతుందని అన్నారు. 23 మందిలో మాత్రం ఇద్దరు యువకులమీద దాడి చేసినందుకు విచారణ జరిపి సాక్షాధాలతోనే అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.

## కాంగ్రెస్‌ను ఒక్కసారి నమ్మి మోసపోయినం

**ప్రజాపక్షం/రామగిరి :** అధికారం కోసం ఎన్ని అబద్ధాల హామీలైన ప్రకటించేందుకు కాంగ్రెసోళ్లు సిద్ధంగా ఉంటారని కాంగ్రెస్ ను ఒకసారి నమ్మి మోసపోయామని పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనపై ప్రజలు ఆలోచన చేయాలని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా శనివారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ ప్రదేశాల్లో ఆయన పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వస్తేనే కాంగ్రెస్సోళ్లకు పథకాలు గుర్తుకు వస్తాయని, ఎన్నికల తర్వాత పథకాల అమలుకు వాయిదాలు వేయడం అలవాటుగా మారిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల నుంచి మొదలు నేటి పార్లమెంట్ ఎన్నికల వరకు ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ఓట్లు దండుకోవాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని, నాడు పథకాల పేరుతో అగం చేసినోళ్లే మళ్లా ఆగం చేసేందుకు వస్తున్నారని,అసెంబ్లీ ఎన్నికల



సమయంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలు అమలు చేస్తామని డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే డిసెంబర్ 9న రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఆ రుణ మాఫిని పార్లమెంట్ ఎన్నికల్లో వాడుకుంటూ అగస్టు 15కి వాయిదా వేశాడని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం అందించిన పథకాలనే కొనసాగిస్తున్నారని అన్నారు.

## సిపిఐ బలపర్చిన ఎంపి అభ్యర్థి జీవన్‌రెడ్డి గెలుపుకు ఇండియా కూటమి పిలుపు

**ప్రజాపక్షం/ కోరుట్ల :** లోక్ సభ 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డికి మద్దతుగా కోరుట్ల పట్టణం సిపిఐ ఆధ్వర్యంలో జీవన్ రెడ్డిని గెలిపించాలని సిపిఐ జిల్లా నాయకులు చెన్న విశ్వనాథం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. గాంధీ రోడ్ నుండి కూరగాయల మార్కెట్ వరకు ప్రచారం నిర్వహించారు. జీవన్ రెడ్డి ప్రజా సేవకుడు అని, స్వార్థం లేని నాయకుడు అని, ఆయనను గెలిపించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సిపిఐ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సుతారి రాములు, ఎన్నం రాధా, అందె రామయ్య, గణేష్, కొక్కుల గంగాధర్, ఎం.డి. రహీం, ఎండి మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సత్యం పరామర్శ



**ప్రజాపక్షం/గంగాధర :** గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన చెన్నోజుల గంగయ్య శుక్రవారం గుండెపోటుతో మృతి చెందగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం పరామర్శించారు. ఆయన పార్టీ నాయకులతో కలిసి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతుని కుటుంబానికి తన సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఆయన వెంట నాయకులు పుల్కం నర్సయ్య, అజయ్‌రావు, వీరేశం గౌడ్, పలువురు నాయకులున్నారు.

## బండి సంజయ్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలి

### మాజీ మంత్రి సుద్దాల దేవయ్య



**ప్రజాపక్షం/చొప్పదండి :** కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బండి సంజయ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి సుద్దాల దేవయ్య అన్నారు. ఈ మేరకు చొప్పదండి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ కరోనా సమయంలో ఉచిత వ్యాక్సిన్ పంపిణీ చేసిన ఘనత ప్రధాని నరేంద్రమోదీదేనన్నారు. ప్రపంచంలోని ఇతర దేశాలకు వ్యాక్సిన్‌ను ఉచితంగా అందించి దేశ గౌరవాన్ని పెంచారన్నారు. ఉక్రెన్, రష్యా యుద్ధ సమయంలో మన దేశ విద్యార్థులను అక్కడ యుద్ధాన్ని ఆపి దేశానికి తెప్పించిన ఘనత మోదీదేనన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం బండి సంజయ్ పోరాటం చేసి పార్టీని బలోపేతం చేశారన్నారు. కమలం పువ్వుపై ఓటు వేసి రాష్ట్రంలోనే బండి సంజయ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతకుముందు మండలంలోని గ్రామాల్లో, పట్టణంలో వీధుల గుండా బిజెపి శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు చేపూరి సత్యనారాయణ, ఉప్పు రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్, జనరల్ సెక్రటరీ చిల్ల శ్రావణ్, బిజెవైఎం ప్రెసిడెంట్ అనుకూరి సాయికృష్ణ, శివ, అనూష్, కొక్కుల ప్రణీత్ తదితరులున్నారు.

## దేశం సుభిక్షంగా ఉండాలంటే మోదీ మళ్లీ ప్రధాని కావాలి

**ప్రజాపక్షం/కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలో మండల కేంద్రం నుండి మంగళపల్లి, కొలనూరు,వరకు పలు గ్రామాల మీదుగా బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మూడోసారి మోది ప్రధాని కావాలని, బిజెపి కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి బండి సంజయ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. దేశం సుభిక్షంగా ఉండాలంటే కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి దేశాన్ని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని బండి సంజయ్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గొట్టె రామచంద్రం, జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మిరియాల్ కార్ బాలాజీ, మండల అధ్యక్షులు బైరగోని సురేష్, జవాజి తిరుపతి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు